Registered No. HSE/49 [Price : Rs. 0-60 Paise.

తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, THURSDAY, FEBRUARY 4, 2016.

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English language of the Ordinance promulgated by the Governor on the 4th February, 2016 being published under article 348 (3) of the Constitution of India for general information:-

### TELANGANA ORDINANCE No. 1 OF 2016.

Promulgated by the Governor in the Sixty-seventh Year of the Republic of India.

### AN ORDINANCE FURTHER TO AMEND THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION ACT, 1955 .

Whereas section 101 of the Andhra Pradesh Reorganisation Act, 2014 (Central Act. No. 6 of 2014) provides that the appropriate Government i.e., the State of Telangana is empowered by order, to make such



O. 319-1

adaptations and modifications of any law (as defined in section 2 (f) of the Act) made before 02-06-2014, whether by way of repeal or amendment as may be necessary or expedient, for the purpose of facilitating the application of such law in the State of Telangana before expiration of two years from 02-06-2014; and thereupon every such law shall have effect subject to the adaptations and modifications so made until altered, repealed or amended by a competent Legislature or other competent authority ;

And whereas, vide notification issued in G.O.Ms.No.134, M.A & U.D (F2) Department, dated 13.10.2015, under section 101 of the Andhra Pradesh Reorganisation Act, 2014, the Greater Hyderabad Municipal Corporation Act, 1955 has been adapted to the State of Telangana with certain modifications/amendments with effect from 13.10.2015.

And whereas, it has been decided to take necessary action, so as to be inconformity with the observations made by the Hon'ble High Court as regards the further amendments to the adapted Act ;

And whereas, to bring certain legal reforms in the conduct of elections to the local bodies and to reduce the election expenditure it has also been decided to minimise the time schedule for conduct of the elections by suitably making certain amendments to the relevant provisions in the Greater Hyderabad Municipal Corporation Act, 1955, and to implement the same immediately ;

AND WHEREAS, the Legislature of the State is not now in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action;

Now therefore, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

**Short title, and commencement.** 1. (1) This Ordinance may be called the Greater Hyderabad Municipal Corporation ( Amendment) Ordinance, 2016.

(2) (i) sections 6,7, 8 and 9 shall be deem to have come into force with effect from 02.01.2016;

(ii) section 10 shall be deemed to have come into force with effect from 02.11.2015;

(iii) section 4 shall be deemed to have come into force with effect from 07.01.2016;

(iv) sections 2, 3 and 5 shall come into force at once.

**Amendment of section 5. Act II of 1956.** 2. In the Greater Hyderabad Municipal Corporation Act, 1955 (hereinafter referred to as the principal Act), in section 5, in sub-section (1-A), the words "as on the date of filing of nomination for becoming Member of Legislative Council or on the date of nomination by the Governor, as the case may be" shall be omitted.

**Amendment of section 33.** 3. In the principal Act, in section 33, for clauses (a) to (d), the following shall be substituted, namely,-

"(a) the last date for making nominations, which shall be a period of not more than three days immediately following the date of publication of the notification under this section whether or not the said days are public holidays;

(b) the date for the scrutiny of nominations shall be the day immediately following the last date for making nominations whether or not it is a public holiday;

(c) the date for the withdrawal of candidatures shall be the day immediately following the day of the scrutiny of nominations whether or not it is a public holiday ; and

(d) the date or dates on which a poll shall, if necessary, be taken which or the first of which shall be a date not earlier than the ninth day from the last date for the withdrawal of candidatures."

**Amendment of Schedule A.**

4. In the principal Act, in Schedule A, in Form-8, for columns 7, 8 and 10 the following shall be substituted, namely, --

"(7) Number and Name of the ward electoral rolls in which the name of the candidate is included.

(8) Part Number and Serial Number of the candidate in the ward electoral roll.

(10) Part Number and Serial Number of the proposer in the ward electoral roll concerned.

**Amendment of Section 40.**

5. In the principal Act, in section 40, in sub-section (1), the proviso thereunder shall be omitted.

**Amendment of Section 124.**

6. In the principal Act, in section 124, in clause (c), for the words "fifty lakhs," the words "two crores" shall be substituted.

**Amendment of Section 124-A.**

7. In the principal Act, in section 124-A,--

(i) in the marginal heading, for the words "rupees fifty lakhs", the words "rupees two crores" shall be substituted;

(ii) in the operative portion, for the words "exceeding rupees fifty lakhs but not exceeding rupees two hundred lakhs," the words "exceeding rupees two crores but not exceeding rupees three crores" shall be substituted.

**Amendment of Section 129.**

8. In the principal Act, in section 129,--

(i) in the marginal heading, for the words, "two hundred lakhs", the words "three crores" shall be substituted;

(ii) in the opening paragraph, for the words "two hundred lakhs" the words "three crores" shall be substituted;

(iii) in clause (b), for the words "exceeding rupees two hundred lakhs but not exceeding rupees five hundred lakhs", the words "exceeding rupees three crores but not exceeding rupees six crores" shall be substituted;

(iv) in clause (c) for the words "exceeds five hundred lakhs", the words "exceeds rupees six crores" shall be substituted.

**Amendment of Section 202-A.**

9. In the principal Act, in section 202-A, for sub-section (1), the following shall be substituted, namely,-

(1) The Government may exempt any residential building occupied by the owner from the property tax where the Annual Rental Value does not exceed Rs. 4,100/- (i.e. Rs. 1,200/- Property tax per annum) subject to condition that the beneficiaries of exemption shall pay a nominal amount of Rs. 101/- per annum towards property tax".

**Amendment of Section 455-AA.** 10. In the principal Act, in section 455-AA, for expression "as on the date of commencement of the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Second Amendment) Act, 2008" the expression "as on 28-10-2015" shall be substituted.

**E.S.L. NARASIMHAN,**
Governor of Telangana.

**A. SANTHOSH REDDY,**
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE/49

తెలంగాణ రాజపత్రము

THE TELANGANA GAZETTE

PART IV-B EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, THURSDAY, FEBRUARY 4, 2016

# TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

# తెలంగాణ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి

2016, ఫిబ్రవరి 4వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును అందరి ఎరుక నిమిత్తము ఇందువమూలముగా ప్రచురించడమైనది.

## 2016లోని 1వ అధ్యాదేశము

భారత ప్రజారాజ్యపు అరవై ఏడవ సంవత్సరములో గవర్నరుచే జారీ చేయబడినది.

## గ్రేటర్ హైదరాబాదు పురపాలక కార్పొరేషను చట్టము, 1955ను ఇంకనూ సవరించుటకైన అధ్యాదేశము

ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణ చట్టము, 2014 (2014లోని 6వ కేంద్ర చట్టము) యొక్క 101వ పరిచ్ఛేదము, సముచిత ప్రభుత్వము అనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, 2-6-2014వ తేదీకి ముందు చేయబడిన

ఏదేని శాసనము యొక్క అనువర్తింపులు మరియు మార్పులతో 2-6-2014 నుండి రెండు సంవత్సరములు ముగియుటకు పూర్వము తెలంగాణ రాష్ట్రములో అట్టి శాసనము యొక్క వర్తింపునకు వీలు కలిగించు సౌకర్యము యొక్క ప్రయోజనము నిమిత్తము అవసరము లేదా ఆవశ్యకమును ఉత్తర్వు ద్వారా వీలుకలిగిస్తున్నందుననూ; మరియు అటుమీదట ఆ విధముగా చేయబడిన అట్టి ప్రతి శాసనము యొక్క అనుసరణములు మరిము మార్పులకు లోబడి సమర్ధ శాసన మండలి లేదా ఇతర సమర్ధ ప్రాధికార సంస్థచే మార్పు, రద్దు లేదా సవరించబడునంతవరకు అమలును కలిగి ఉండవలసి ఉన్నందుననూ;

ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణ చట్టము, 2014 యొక్క 101వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన 13-10-2015 తేదీగల ఎమ్.ఎ. &యు.డి. (ఎఫ్.2) శాఖ ఎమ్. ఎస్.నెం. 134 జీ. ఓ.లోని అధిసూచన ద్వారా గ్రేటర్ హైదరాబాదు పురపాలక కార్పొరేషను చట్టము, 1955, 13-10-2015 తేదీ నుండి కొన్ని మార్పులు/సవరణలతో తెలంగాణ రాష్ట్రంలో అనువర్తింపు చేయబడినందుననూ;

సదరు అనువర్తిత చట్టమునకు తదుపరి సవరణల విషయములో గౌరవనీయ ఉన్నత న్యాయస్థానముచే చేయబడిన సూచనలకు అనుగుణముగా చర్య తీసుకొనవలసిన అవసరమున్నదని నిర్ణయించి నందుననూ;

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించుట మరియు ఎన్నిక వ్యయమును తగ్గించు నిమిత్తము కొన్ని శాసనిక సంస్కరణలు చేయుటకు నిర్ణయించినందుననూ మరియు గ్రేటర్ హైదరాబాదు పురపాలక కార్పొరేషను చట్టము, 1955లోని సంబంధిత నిబంధనలకు కొన్ని సవరణలు తగురీతిగా చేయుట ద్వారా ఎన్నికల నిర్వహణ టైము షెడ్యూలును

కనిష్టముచేసి వెంటనే వాటిని అమలు చేయవలెనని కూడా నిర్ణయించి నందుననూ;

ఇప్పుడు రాష్ట్రశాసనమండలి అధివేశనములో లేనందుననూ వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులున్నవని తెలంగాణ గవర్నరు అభిప్రాయపడి నందుననూ;

అందుచేత భారత సంవిధానముయొక్క 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారమును పురస్కరించుకొని, గవర్నరు ఇప్పుడు ఇందుమూలముగా ఈ క్రింది అధ్యాదేశమును జారీ చేయుచున్నారు:-

1. (1) ఈ అధ్యాదేశమును గ్రేటర్ హైదరాబాదు పురపాలక కార్పొరేషను (సవరణ) అధ్యాదేశము, 2016 అని పేర్కొనవచ్చును. సంగ్రహ నామము మరియు ప్రారంభము.

(2) (i) 6,7,8 మరియు 9వ పరిచ్ఛేదములు 2-01-2016 నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను;

(ii) 10వ పరిచ్ఛేదము 2-11-2015 నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

(iii) 4వ పరిచ్ఛేదము 7-1-2016 నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

(iv) 2, 3 మరియు 5వ పరిచ్ఛేదములు వెంటనే అమలులోనికి రావలెను.

2. (ఇందు ఇటు మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) గ్రేటర్ హైదరాబాదు పురపాలక కార్పొరేషను చట్టము, 1955 యొక్క 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1- ఏ) లోని "శాసనమండలి యొక్క సభ్యుడు అగుటకు నామినేషను దాఖలు చేయు తేదీన లేదా సందర్భానుసారముగా గవర్నరు ద్వారా నామినేషను చేయబడు తేదీన" అను పదములను వదలివేయవలెను. 5వ పరిచ్ఛేదమునకు సవరణ. 1956లోని 2వ చట్టము.

33వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని, 33వ పరిచ్ఛేదములో గల ఖండములు (ఎ) నుండి (డి) వరకుగల వాటికి బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(ఎ) నామినేషనులు చేయుటకు ఆఖరు తేదీ ఈ పరిచ్ఛేదము క్రింద అధిసూచన యొక్క ప్రచురణ తేదీ తరువాత వెనువెంటనే వచ్చు మూడు దినములకు మించని కాలావధి, అది ప్రభుత్వ సెలవు దినములైనను లేదా కానప్పటికిని; మరియు

(బి) నామినేషనుల పరిశీలన తేదీ, అది ప్రభుత్వ సెలవు దినము అయినను లేదా కానప్పటికిని, నామినేషనులు చేయుటకు ఆఖరు తేదీ తరువాత వెనువెంటనే వచ్చు తేదీ;

(సి) అభ్యర్థిత్వములను ఉపసంహరించుకొనుటకైన తేదీ, అది ప్రభుత్వ సెలవు దినము అయినను లేదా కానప్పటికిని, నామినేషనుల పరిశీలన దినము తరువాత వెనువెంటనే వచ్చు దినము; మరియు

(డి) పోలింగు/జరుగు తేదీ లేదా తేదీలు, అభ్యర్థిత్వములు ఉపసంహరించుకొనుటకైన ఆఖరు తేదీ నుండి తొమ్మిదవ దినమునకు ముందు దినము కానట్టి తేదీ లేదా అవసరమైనట్లుయితే వాటిలో మొదటి తేదీ.".

అనుసూచి-ఏకు సవరణ.

4. ప్రధాన చట్టములోని, అనుసూచి- ఏలోగల ప్రరూపము-8లోని 7, 8 మరియు 10 గడులకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా-

"(7) ఓటర్ల జాబితాలో, అభ్యర్థి పేరు చేర్చబడిన వార్డు సంఖ్య మరియు పేరు;

(8) ఓటర్ల జాబితాలో, అభ్యర్థి వార్డు ఉన్న భాగము యొక్క సంఖ్య మరియు వరుస సంఖ్య;

(10) ఓటర్ల జాబితాలో, సంబంధిత ప్రతిపాదకుని భాగము సంఖ్య మరియు వరుస సంఖ్య.

5. ప్రధాన చట్టములోని 40వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోగల వినాయింపును వదలివేయవలెను. 40వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని, 124వ పరిచ్ఛేదపు ఖండము (సి)లోగల "యాభైలక్షలు" అను పదములకు బదులుగా "రెండు కోట్లు" అను పదములను ఉంచవలెను. 124వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టములోని, 124-ఏ పరిచ్ఛేదములో,- 124-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) మార్జినలు శీర్షికలోగల "యాభై లక్షల రూపాయలు" అను పదములకు బదులుగా "రూపాయలు రెండు కోట్లు" అను పదములను ఉంచవలెను;

(ii) మిగిలిన భాగములో గల "రూపాయలు యాభై లక్షలకు మించి, అయితే రెండు వందల లక్షల రూపాయలకు మించని" అను పదములకు బదులుగా "రూపాయలు రెండు కోట్లకు మించి, అయితే మూడు కోట్ల రూపాయలకు మించని" అను పదములను ఉంచవలెను;

8. ప్రధాన చట్టములోని, 129వ పరిచ్ఛేదములో,- 129వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) మార్జినలు శీర్షికలోగల " రెండు వందల లక్షలు" అను పదములకు బదులుగా "మూడు కోట్లు" అను పదములను ఉంచవలెను;

(ii) ప్రారంభ పేరాగ్రాఫులోగల "రెండు వందల లక్షలు" అనుపదములకు బదులుగా "మూడు కోట్లు" అను పదములను ఉంచవలెను;

(iii) ఖండము (బి)లోగల "రూపాయలు రెండు వందల లక్షలకు మించి అయితే, ఐదు వందల లక్షల రూపాయలకు మించని" అను పదములకు బదులుగా "మూడు కోట్ల రూపాయలకు మించి, అయితే ఆరు కోట్ల రూపాయలకు మించని" అను పదములను ఉంచవలెను;

(iv) ఖండము (సి)లోగల "ఐదు వందల లక్షలకు మించిన" అను పదములకు బదులుగా "ఆరు కోట్ల రూపాయలకు మించిన" అను పదములను ఉంచవలెను.

202-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టములోని, 202- ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) వార్షిక అద్దె విలువ రూ. 4,100/-లకు (వార్షిక ఆస్తి పన్ను విలువ రూ. 1,200/-లకు) మించని ఏదేని నివాస భవనములో దాని యాజమాని ఉంటున్నట్లయితే అట్టి భవనమును ఆస్తిపన్ను చెల్లింపు నుండి ప్రభుత్వము మినహాయించవచ్చును. అయితే, అట్టి మినహాయింపు వలన లబ్ధిపొందేవారు, ఆస్తి పన్ను రూపంలో సంవత్సరానికి రూ. 101/-లు నామమాత్రంగా చెల్లించవలసి ఉంటుందనే నిబంధనకు లోబడి ఉండవలెను.".

455-ఏఏ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టములోని, 455- ఏఏ పరిచ్ఛేదములోగల "ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు మరియు పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) (రెండవ సవరణ) చట్టము, 2008 ప్రారంభ తేదీ నాటికి" అను పదబంధమునకు బదులుగా "28-10-2015 నాటికి" అను దానిని ఉంచవలెను.

ఇ. ఎస్. ఎల్. నరసింహన్,
తెలంగాణ గవర్నరు.

ఏ. సంతోష్ రెడ్డి,
ప్రభుత్వ కార్యదర్శి, న్యాయవ్యవహారములు,
శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT
TELANGANA LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD.